
సౌమ్య దీపావళి
కథల పోటీలో
మొదటి బహుమతి
పొందినది





**సంతానహీనుల బ్రతుకు చీకటి బ్రతుకు. జీవన స్రవంతి ప్రవహించని జీవిత నది. తరంగులేనిది. అనంతమైన మరుభూమి వంటిది. ఆ ఎడారిలో నందనవనాన్ని సృష్టించింది — పుట్టిన కొలది రోజుల లోనే తల్లిని పోగొట్టుకొని ఆ సంతాన హీనుల చేతికి వచ్చిన రాధ. ఆ చిట్టి తల్లి బ్రతుకు నవ్వులతో నిండిపోవాలనే దీవెన, ఆశయం మాత్రమే మిగిలాయి.**

సాయంత్రపు నీరెండ సువర్ణకాంతులు వెద జల్లుతూ నా గదినొక అవర్ణనీయ సౌందర్యంలో ముంచుతుండగా, అలసిపోయిన శరీరాన్ని తిరుగుకుర్చీలో చేరవేసి, సిగరెట్ వెలిగించి కిటికీ అవతలకి చూశాను. చల్లగా వీస్తున్న మందమారుతం తెచ్చిన మత్తుతో కాలిబాటకి రెండు పక్కలా ఉన్న రంగు రంగుల లేత మొక్కలు మృదువుగా తల ఊపుతున్నాయి. వార్డు లోపలి హడావిడిని, విజిటర్స్ రూమ్‌లోని గుసగుసలను నేపథ్యంలోకి నెట్టుతూ ఏదో శాంతి, ఆ సాయంత్రాన్ని గాంభీర్యంతో నింపింది. ఉదయం 8—30 కి వచ్చాను ఆస్పత్రికి. మధ్యాహ్నం పావుగంట లంచ్ టైం తప్ప విశ్రాంతి ఎరుగని తనువు అలసిపోయింది. మనసూ అంతే! ఎన్ని రకాల మానసిక రోగాలు! [illegible] ఎన్ని విధాల నవ్వులు, ఏడుపులు, భీకరాట్టహాసాలు, ఆక్రందనలు, ఎన్ని రకాల వికృతభావాలు! వీటితో నా పోరాటం! సంఘం బహిష్కరించే 'పిచ్చివాడు' అనే ముళ్ళ కిరీటంలో క్రుంగి, నా దగ్గిర కొచ్చిన ఒక్కడైనా నా ప్రయత్న ఫలితంగా మళ్ళీ తన భావాలను అదుపులో పెట్టుకో గలిగి, కృతజ్ఞతతో నమస్కరించి బయటపడేటప్పుడు నేను అనుభవించే ఆనందం ఎంత గొప్పది! ఆ ఆనందపు లోతు నాకు మాత్రం తెలుసు. ఉదయం చూడడానికి వచ్చిన చిన్ననాటి మిత్రుడు విశ్వనాథం, "పోవయ్యా, ఇంతవరకు నీలాంటి డాక్టర్లు ఎన్నివేలమంది అయ్యారో? మానవజాతి, ఏ ఒక్కళ్ళ కృషినో వినా, మరి ఎవర్నీ తలుచుకుని గౌరవించడం లేదుకదా! అదే కవుల సంగతి చూడు! బ్రతికి ఉండగా అతను అష్టకష్టాలను అనుభ వించినా, అతనిలో అసాధారణ ప్రతిభ శక్తి అంటూ ఉంటే ఎప్పటికైనా గుర్తించబడి కీర్తి సంపాదించు కుంటారు" అని వాదించడం గుర్తుకొచ్చింది. [illegible] చదువుకొనే రోజుల్లో సాహిత్యంలోని మా ఇద్దరి



# పోటీకి పంపని కథ

సుశీలా మూర్తి

ఆసక్తి కూర్చిన నా మిత్రత్వం ఇప్పటికీ స్థిరంగానుంది. నా కెంతో సన్నిహితుడైనా, ఎందుకనో నా వృత్తిని గౌరవించలేదు విశ్వనాథం. డాక్టర్లు, ఇంజనీర్లు అంటే అతనికి ఒళ్ళు మంట. 'మనీ మేకింగ్ మెషీన్స్!' అనే అతను వాళ్ళని పిలిచేది. "నువ్విలాగ డాక్టరు కావడానికి బదులుగా, బడిపంతులు అయి ఉంటే ఎక్కువ సంతోషించేవాణ్ణిరా!" అని ఎన్నిసార్లు చెప్పాడో! "రాయడం, గీయడం అంతా వదిలిపెట్టావు గాబోలు—హుఁ. నీ కెక్కడ తీరిక చెప్పు?" అని కథలు వ్రాసే నా చిన్ననాటి కోరికని గుర్తుచేసేవాడు.

దీర్ఘంగా నిట్టూర్చి, ఆలోచనల్ని దులిపేసుకుని, ప్రశాంతంలోని ఆనందాన్ని అనుభవిస్తూ, అటూ ఇటూ తల ఊపుతున్న పూలమొక్కల్ని చూస్తూ కూర్చున్నాను. మనసు మెల్లిగా తేరుకుని, ప్రశాంతత పొందుతుండగా ఒక సైకిల్ నా దృష్టి కడ్డంగా వచ్చింది. 'ఎవరు చెప్మా!' అంటూ భ్రుకుటి ముడివేశాను. ఒక యువతి సైకిల్ దిగి, దానికి తాళంవేసి, మెట్లెక్కింది. "ఓ, రాధ!" అలిసిపోయిన ఈ స్థితిలో నా ముద్దు బిడ్డ అందాల మోము చూస్తే ఎంతో హాయి అనిపించింది.

ఎందుకో విజిటర్స్ రూమ్ ఎదురుగా రాధ నిలబడి పోయింది. ఆమె వెడల్పాటి కన్నులు జాలితో నిండి పోయాయి. అక్కణ్ణుంచి వచ్చిన ఛీత్కారం నా ప్రశ్నకి జవాబు చెప్పింది. "నీ పై ఆఫీసర్‌కి నేనే కావాలా? నా ధర్మం నశించిపోయింది. నా కిక ముక్తి లేదు! అయ్యో, నా కిక రౌరవ నరకాలే గతి! యమ దూతలు నన్ను కాల్చివేస్తారు! అయ్యో! నాకు నరకం... మిమ్మల్నీ లాక్కువెళతాను. వదిలిపెడతా ననుకున్నారా? నేను యముడితో చెప్తాను!" అది భాగ్యలక్ష్మి గొంతు. నాకు తెలుసు.

నర్సు, విజిటర్స్ రూమ్‌నించి ఆమెను గట్టిగా పట్టుకుని బయటకు తీసుకొచ్చింది. ఇంచుమించుగా ఈడ్చుకొని వార్డ్‌కేసి తీసుకువెళ్ళింది. వెడుతూ వెడుతూ, భాగ్య చ(ర)ున వెనక్కి తిరిగి, వాడిపోయిన మొహంతో తన వెనకనే నడిచి వస్తున్న భర్తకేసి 'థూ' అని ఉమ్మింది. ఆకలిగొన్న చిరుతపులి క్రౌర్యం ఆ కన్నులలో తొణికింది. తలుపు దాటేముందు, ఆ క్రౌర్యమే హృదయ విదారకమైన రోదనమై, చివరికి వికృత అట్టహాసమై దూరపు వార్డు గోడలలో ఇమిడిపోయింది. వంచిన తల పైకెత్తకుండా ఆ యువకుడు మెల్లిగా నడిచి వచ్చి బెంచిమీద కూర్చుని, దోసిలిలో ముఖం దాచుకున్నాడు.

ఇప్పుడు నా దృష్టి, ఈ దృశ్యానికి మూగ ప్రేక్షకురాలైన రాధవైపు మళ్ళింది. కోపంతో మండిపోతూందామె. ఎర్రబడిన మోముతో, ఆమె ఆ యువకుని వైపు నడిచింది. అది చూసి నాలోని మానసిక వైద్యుడు మేల్కొన్నాడు.

"రాధా! ఇలా రా!" కిటికీ దగ్గరికి వెళ్ళి గట్టిగా పిలిచాను.

"ఒక్క నిమిషం, బాబాయ్!"

"నాకు కూడా ఒక్క నిమిషం పనే నీ దగ్గర! ఒక్కసారి వచ్చి వెళ్ళు."

"ఏమిటి, బాబాయ్?" విసుగుతో ఆగి నావైపు తిరిగింది రాధ.

"రుసరుసలాడుతూ ఎక్కడికి వెళుతున్నావ్? ఏమిటి కథ? కూర్చో!"

పెదివి కొరుక్కుంది రాధ. మెల్లిగా నడుస్తూ కిటికీ దగ్గరగా వచ్చి నిలబడింది.

"చూశారా, బాబాయ్, అతన్ని? అతను నాకు తెలుసుననుకుంటాను ..."

పిచ్చితాక్ష్యం...ఒక్కసారి సినిమాలాగా మారిపోయింది. ఆస్తిస్వాతంత్ర్యంలేని భార్య పిచ్చిదయిపోయింది, రాధా!..."

రాధ నెలల్యాటి కన్నుల్లో జాలి, సానుభూతి నిండి పోయాయి. కొంతసేపు ఇద్దరమూ మాట్లాడలేదు. చివరికి రాధే మౌనాన్ని భంగపరుస్తూ, "మరి, ప్రేమనాథ్...ఇంకో పెళ్లి చేసుకొన్నాడా, బాబాయ్?" అంది.

కథ చెప్పటం ముగించాననుకున్న నేను తాపీగా సిగరెట్ వెలిగించుకున్నాను. రాధ ప్రశ్నలో ఉలికిపడి కొంచెంసేపు తటపటాయించాను.

"లేదు, లేదమ్మా, అలాంటి పని చేస్తాడనుకోలేదు, రాధా! ఎన్నో కష్టాల తరవాత భార్య ఎందుకు పిచ్చి దయిందో ఎవరికీ చెప్పలేదతనికి. అతనంతటి అర్థం చేసుకునే వ్యక్తిని నేను చూడలేదంటే నమ్ము. ఇంత కథ అయిన తరవాత, భాగ్యంటే అతనికి ఎంతో ప్రేమ, జాలి! ఆమె పడే బాధ చూసి ఎన్నిసార్లు ఏడ్చాడో! మగవాళ్ల మనసుకూడా వెన్నలాంటి దనడానికి అతనొక సాక్ష్యం!"

మళ్లీ ఇద్దరి మధ్య మౌనం రాజ్యం చేసింది.

'ఠంగ్, ఠంగ్' అని గోడ గడియారం గంటలు కొట్టింది. రాధ లేచి నిలబడి, "నే నింక వెళ్లాలి, బాబాయ్! డాడీ కంగారుపడతారేమో!" అంది.

రాధ మామూలుగా ఉండేటంత హుషారుగా లేదు. ఏదో గంభీరంగా ఆలోచిస్తున్నట్లు మొహం నిండుగా కనిపించింది.

"పద, నిన్ను దిగబెడతాను. సైకిల్ రంగడు తీసు కొస్తాడులే."

అడ్డుచెప్పక ఊరుకొంది రాధ.

కారు మెల్లిగా పోనిచ్చి రాధకేసి చూశాను. ఏదో పెద్ద బరువు దింపుకున్నట్టు తేలిగ్గా నవ్వింది రాధ.

"చూడు, రాధా! ఈవేళ ఏం జరిగిందంటే ..." అంటూ ఏవో కబుర్లు చెప్పాను. జోక్స్ చెప్పి నవ్వించాను. పది నిమిషాలలో రాధని గలగల నవ్వించగలిగినందుకు హాయిగా ఊపిరి పీల్చుకున్నాను. అన్నయ్య ఇంటి ముందు కారు ఆగగానే తలుపు తెరుచుకుని, బయటకు ఉరికింది రాధ. పోర్టికో ఎదురుగుండా ఉన్న అరుగుమీద నిలబడి ఉన్నాడు శేఖర్. "హలో, అంకుల్!" అంటూ నా దగ్గిరగా వచ్చాడు. రాధని చూసి, వెలిగించిన దీపంలా అయింది అతని మొహం.

"గుడ్‌నైట్, అంకుల్!" అని చెపుతూ లోపలికి తలదూర్చిన రాధ చెవిలో, "రాధా డియర్, శేఖర్ని నొప్పించకేం?" అన్నాను. రాధ బుగ్గలు ఎరుపెక్కాయి.

"ఓ, పెద్ద! మీరేం చెప్పక్కర్లేదు!" అని బుంగ మూతి పెట్టి మరుక్షణం కిలకిల నవ్వింది. వాళ్లిద్దరికీ గుడ్‌నైట్ చెప్పి నా ఆస్పత్రికేసి కారు తిప్పాను.

మెట్లెక్కుతుండగా ఇంకా బెంచిమీద కూర్చున్న ప్రేమనాథ్ కనిపించాడు. నాకు తెలియకుండానే నా గొంతులో కర్కశత్వం ధ్వనించింది.

"ఈవేళ తమరితో మాట్లాడలేను. రేపు రండి!" వంచిన తల ఎత్తకుండా వెళ్లిపోయాడతను. 'హుఁ! ఎలాంటి పశువు! తన స్వార్థంకోసం భార్యను బలి ఇచ్చిన ధూర్తుడు! భార్య పేరిట ఉన్న ఆస్తికోసం ఆస్పత్రిచుట్టూ తిరుగుతున్నాడు పిచ్చికుక్కలాగ, ఈ ఆశాపిశాచి!'

గదిలోకి వచ్చి కుర్చీలో కూర్చుని ఇంకో సిగరెట్ వెలిగించాను. చటుక్కున ఏదో తోచి, విశ్వనాథం నంబరు డయల్ చేశాను. ఇంట్లోనే ఉన్నాడు.

"ఏమిటోయ్, ఏమిటి విశేషాలు?" అన్నాడు.

"మరేం లేదుకాని, నే నో కథ రచించానురా ..."

"ఓహో హో!!" అనే వాడి హృదయపూర్వకమైన నవ్వు ఫోనులో మోగింది.

"ఏముంటుందోయ్?" అన్నాడు చివరికి. "ఏదైనా కథల గాథల పోటీమీద కళ్లు పడిందా? ఇదివరకెప్పుడూ లేనిది!"

"పోటీకి పంపడానికి కాదురా!"



ఆశా ఆశ్చర్యం ఫోటో—దిలీప్ బెనర్జీ (కలకత్తా-43)

"మరేం చెయ్యడానికి?"

"ఒక పెళ్లి ..."

"పెళ్లా! ఏమిట్రా, పరిశోధన ప్రభావం బాగా ఉన్నట్టుందే, పిచ్చాస్పత్రి డాక్టరుమామా!"

"కాదురా. ఈ పిచ్చాసుపత్రికి [illegible] రాకుండా చేశాను. చాలా సెన్సిటివ్ అయిన ఒక పేయిల్ నిర్ణయం తీసుకున్న ఒక అమ్మాయి, ఆ అమ్మాయికోసం పిచ్చెక్కేటంత ఒక అబ్బాయి ... కోసం రాసిన కథ ... ఫలితం ఒక పెళ్లి!"

పాపం, ఏమీ అర్థంకాలేదు [illegible]

"ఏమిట్రా?" అని రాగాలు తీశాడు.

"రేపొచ్చి కలుసుక్కో, అన్నీ చెపుతా"నే ఫోను కింద పెట్టి, లేచి [illegible] నడిచాను.